రిక్కాబజార్‌లో అ'పూర్వ' సమ్మేళనం

25ఏళ్ల తర్వాత కలుసుకున్న 10వ తరగతి విద్యార్థులు

ఖమ్మం/ రఘునాథపాలెం, జూన్ 22 : చిన్ననాడు అంతా కలిసి ఒక చోట చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం ఒకరికొకరు దూరమై వెళ్లిపోయారు. ఉద్యోగాలతో ఎక్కడికక్కడే స్థిరపడిపోయారు. ఐనా చిన్నప్పుడు కలిసి చదువుకున్న చడ్డీ దోస్తులను ఏమాత్రం మరిచిపోలేదు. 25 ఏళ్లకు మళ్లీ కలుసుకున్నారు. అందరినీ ఒక వేదికపైకి చేర్చేందుకు రెండునెలలుగా పెద్ద కార్యాచరణనే సాగించారు. ఖమ్మం నగరం రిక్కాబజార్ హైస్కూల్‌లో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25ఏళ్ల తరువాత తమ ఆత్మీయ కలయికకు చదువుకున్న బడినే వేదిక చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో స్థిరపడేందుకు కృషిచేసిన గురువులను ఆహ్వానించి సత్కరించారు. 25 ఏళ్లకు కలుసుకున్న వేళ ఆ చిన్ననాటి స్నేహితుల ఆనందాలకు అవధుల్లేవు. తీపిగుర్తులను జ్ఞప్తికి చేసుకుని నవ్వుకున్నారు. అంతా కలిసి సహపంక్తి భోజనం చేశారు. గురువులు సైదులు, రావూఫ్, సుధాకర్, ఉస్మాన్, శోభారాణి, బసవయ్య, నాగయ్య, మాధవి, రత్నకుమారి, రజిని, శ్రీనివాసరావు, కృష్ణ, మోహన్, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

డీఎంఏ నీట్ ర్యాంకర్లకు అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం అర్బన్, జూన్ 22 : నీట్ ఫలితాల్లో ఆలిండియా ర్యాంకులు సాధించిన ఖమ్మం నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ(డీఎంఏ) విద్యార్థులు తూము వెన్నెల, రిషికశర్మలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. 626 మార్కులతో రాణించినందుకు వారిని సత్కరించారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను కళాశాల యాజమాన్యం రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ అభినందించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలంలో సండ్ర పర్యటన

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, జూన్ 22: మండలంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం పర్యటించారు. ముందుగా మల్లారం గ్రామంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్ మనువరాలు పడాల మౌనిక, సైదులు దంపతుల కుమార్తె, కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం తల్లాడ పట్టణంలో చల్లా నాగులు తండ్రి కృష్ణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా చిత్రపటానికి పూలమల వేసి నివాళి అర్పించారు. తల్లాడ పట్టణంలో తొండపు సైదమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, బద్ధం కోటిరెడ్డి, పాలెపు రామారావు, లక్కినేని రఘు, కోడూరు వీరకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, సంగసాని శ్రీను, కిరణ్‌కుమార్, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కట్టా

ఖమ్మం అర్బన్, జూన్ 22 : పీఆర్‌టీయూ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా కట్టా శేఖర్‌రావు ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పీఆర్‌టీయూ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. 22 మండలాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. 95శాతం ఓటింగ్‌తో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు మోత్కూరి మధు, వెంకటనర్సయ్య ప్రకటించారు. జూలై 1వ తేదీ నుంచి నూతన అధ్యక్షుడి ఎన్నిక అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. కట్టా శేఖర్‌రావు నగరంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్.రంగారావు పాల్గొన్నారు.

గుంపెళ్లగూడెంలో పరిమళిస్తున్న మానవత్వం
ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న గ్రామ ప్రజలు

కారేపల్లి, జూన్ 22: మానవత్వానికి మారుపేరుగా నిలుస్తోంది సింగరేణి మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామం. ఎవరైనా ఆపదలో ఉంటే మేమున్నాం అంటూ ధైర్యం చెబుతూ ఆర్థిక సాయం అందిస్తూ గ్రామస్తులు అండగా నిలుస్తున్నారు. ప్రజలు, యువత, నాయకులు, గ్రామానికి చెందిన ఉద్యోగ యూనియన్ సభ్యులు చూపిస్తున్న ఔదార్యం అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన యువకుడు బాదావత్ వీరన్న కుటుంబానికి గ్రామస్తులు రూ.46,500 నగదును అందించగా, గ్రామ ఎంప్లాయిస్ యూనియన్ 5వేలు అందజేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న కాంతి కుటుంబానికి సైతం గ్రామ ఉద్యోగ యూనియన్ అండగా నిలిచారు. తక్షణ సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈటీవల మరణించిన భూక్యా బాలు కుటుంబానికి గ్రామ ఉద్యోగుల యూనియన్ తరుపున 50 కేజీల బియ్యం అందజేసింది. గామ ప్రజలు, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తమ వంతు సహకారం అందిస్తూ ఆపద్భాందవులుగా నిలవడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు

రఘునాథపాలెం, జూన్ 22 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు యాదవులు కీలకపాత్ర పోషించారని, కానీ నేడు ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం తీరు కనిపిస్తోందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బైపాస్‌రోడ్డులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో అఖిలభారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకందారుల సంఘం సమావేశం జరిగింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండిచేయి చూపించిందన్నారు. యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ప్రతాపం ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు చిత్తారు సింహాద్రియాదవ్, జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య, పుచ్చకాయల వీరభద్రం, కురుమ సంఘం అధ్యక్షుడు చిన్న మల్లేశ్, ప్రధాన కార్యదర్శి పగడాల మధు, దుబాకుల శ్రీను, అల్లిక అంజయ్య, మేకల నాగేశ్వరరావు, మల్లెబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

పరామర్శిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జూన్ 22: రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంచికంటినగర్‌లో 47వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు యాకుబ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను అజయ్‌కుమార్ పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు పిట్టల శ్రీనివాసరావు ఇటీవల కాలుకు శస్త్రచికిత్స చేయించుకోగా పరామర్శించారు. 32వ డివిజన్‌లోని జహీర్‌పురకు చెందిన ఆకారపు చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 17వ డివిజన్‌లోని శ్రీనివాసనగర్‌కు చెందిన వెంపటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికెళ్లి పరామర్శించారు. మేడారపు నాగాచారి రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్రచికిత్స చేయించుకోగా వారిని కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రఘునాథపాలెం మండలం రేగులచలక గ్రామంలో కేతినేని వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్‌కుమార్, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, వడ్డెల్లి లెనిన్‌చౌదరి, వీరూనాయక్ పాల్గొన్నారు.

కేతినేనికి తాతా మధు నివాళి

ఖమ్మం, జూన్ 22: రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కేతినేని వెంకటయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదివారం పరామర్శించారు. కేతినేని గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రామారావు, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, భిక్షమయ్య, గౌరీశంకర్, రమేష్, రామకృష్ణ, రవి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కురవని వర్షాలు.. మొలకెత్తని పత్తి

తాళ్లచెరువు సమీపంలో పత్తి గింజలు మొలకెత్తకపోవడంతో నీళ్లు పెడుతున్న రైతు

బీరోలు ప్రాంతంలో మొలకెత్తని పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న రైతు

తిరుమలాయపాలెం, జూన్ 22: వారం రోజులుగా వర్షాలు కురవకపోవడంతో మండలంలో నాటిని పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. సుమారు 3,000 ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలు నాటారు. అడపాదడపా జల్లులు మినహా మోస్తరు వర్షాలు కురవలేదు. చిన్నపాటి వర్షపు జల్లులు పడినప్పుడు నాటిన పత్తి గింజలు ఉబ్బిపోయి మొలకెత్తడం లేదు. విత్తనాలు, నాటు కూళ్లు కలిపి ఎకరానికి దాదాపు రూ.2,000 చొప్పున రైతులు నష్టపోయారు. ఇంకొందరు రైతులైతే పత్తి విత్తనాలను మొలకెత్తించేందుకు నానా తంటాలు పడుతున్నారు. నీటి అవకాశం ఉన్న రైతులు డ్రిప్ ద్వారా పత్తి చేలను తడుపుతున్నారు. వర్షం కురిస్తే మళ్లీ పత్తి విత్తనాలు నాటేందుకు మరికొందరు సిద్ధమవుతున్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా ఏదులాపురం : మంత్రి పొంగులేటి

నాయుడుపేటలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, జూన్ 22: కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏదులాపురంలో ఆయన ఆదివారం పర్యటించారు. నాయుడుపేట జంక్షన్ వద్ద నాలుగు లైన్ల రహదారికి, సూర్యాపేట రోడ్డు-చల్లపల్లి గార్డెన్ బీటీ రోడ్డుకు, గుదిమళ్లలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని చెప్పారు. ఆర్‌అండ్‌బీ ఎస్ఈ యాకూబ్, ఈఈ వి.యుగంధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపాలి

ఖమ్మం రూరల్, జూన్ 22: నాయుడుపేట రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్ తదితరులు ఆదివారం వినతిపత్రం ఇచ్చారు. నాయుడుపేట నాలుగు లైన్ల రహదారి శంకుస్థాపనకు వచ్చిన మంత్రి పొంగులేటిని బాధితులు తోపాటు కలిశారు.

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలి

కొణిజర్ల : 2కే రన్ నిర్వహిస్తున్న విద్యార్థులు

బోనకల్లు : అవగాహన కల్పిస్తున్న ఎస్సై

కొణిజర్ల, జూన్ 22: మండలంలోని తనికెళ్ల లోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ అబ్యూస్ అనే అంశంపై ఆదివారం 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రజిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేర్ కే.రజిత, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ సీ.శోభాదేవి, పీడీ రమ్య, ఎన్‌సీసీ స్టాఫ్ శోభ పాల్గొన్నారు.

బోనకల్లు, జూన్ 22: మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో యువత భాగస్వామ్యం కావాలని బోనకల్లు ఎస్సై పీ.వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ వద్ద అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కారేపల్లి, జూన్ 22: కారేపల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మాదకద్రవ్యాలపై యువతకు అవగాహన సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ.. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని తెలిపారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం అర్బన్, జూన్ 22 : కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో 2025-26 డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ టీ గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, జనరల్, కంప్యూటర్స్, బీబీఏ, బీఎస్‌సీ మ్యాథ్స్, లైబ్రరీ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మొత్తం 43 రకాల కోర్సుల్లో దరఖాస్తులకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా జూలై 15వరకు పీజీ కళాశాల అధ్యయన కేంద్రంలో చేసుకోవాలన్నారు. వివరాలకు 8008811998లో సంప్రదించాలని కోరారు.

రైతుభరోసా రూ.373.82 కోట్లు జమ

రఘునాథపాలెం, జూన్ 22 : రైతుభరోసా పథకం కింద ఖమ్మంజిల్లాలో రూ.373.82 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి డీ పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 3,53,794 మంది రైతులకు గానూ రూ.436,84,65,365 జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3,26,349 మంది రైతులకు జమ చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థికసాయం

మధిర, జూన్ 22: చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త భూసిపోగు నాగుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య చొరవతో పార్టీ యువనేత గుర్రం రమేష్ ఆదివారం రూ.10 వేలు సాయం అందించారు. హైదరాబాద్‌లో కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. హైదరాబాద్‌లోని చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు.

ఇసుక లారీలు పట్టివేత

వేంసూరు, జూన్ 22: ఆంధ్ర ప్రాంతం నుంచి అక్రమంగా తెలంగాణకు తరలిస్తున్న మూడు ఇసుక లారీలను శనివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కవిత పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రాంతం నుంచి అక్రమంగా మండల పరిధిలోని గుద్దేపూడి మీదుగా వేంసూరు మండలానికి వస్తుండగా మూడు ఇసుక లారీలను పట్టుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు లారీ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మిర్చి మార్కెట్ ఏర్పాటు చేయాలి

తల్లాడ, జూన్ 22: తల్లాడలో మిర్చి సబ్‌మార్కెట్ సాధన కోసం, భవిష్యత్ కార్యచరణ కోసం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మధిర నుంచి బస్సు సర్వీస్ ప్రారంభం

మధిర, జూన్ 22: మధిర డిపో పరిధిలోని జమలాపురం నుంచి మైలవరం మీదుగా విజయవాడకు కొత్త బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ డీ.శంకర్‌రావు ఆదివారం ఒక ప్రకనటలో తెలిపారు. ఈ బస్సు మధిరలో ఉదయం 6 గంటలకు బయల్దేరి జమలాపురం- మైలవరం మీదుగా విజయవాడకు ఉదయం 8.15కు చేరుకుంటుందని, తిరిగి విజయవాడలో ఉదయం 8.30కు బయల్దేరి మైలవరం, జమలాపురం మీదుగా తిరిగి మధిరకు రూ.10.45కు చేరుకుంటుందని పేర్కొన్నారు. తిరిగి మధిరలో ఉదయం 11 గంటలకు, సాయంత్రం 4 గంటలకు నడిపించడం జరుగుతుందని తెలిపారు. నూతన బస్ సర్వీస్‌ను మధిర పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సు

మధిర, జూన్ 22: పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు ఈ నెల 27న మధిర డిపో నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ డీ.శంకర్‌రావు ఆదివారం తెలిపారు. ఈ నెల 27న ఉదయం 8 గంటలకు డీలక్స్ బస్సు మధిర డిపో నుంచి బయల్దేరి తిరిగి తెల్లవారుజామున 4 గంటలకు మధిర చేరుకుంటుంని పేర్కొన్నారు. ఈ యాత్రలో వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, శ్రీభద్రకాళి అమ్మవారి దేవస్థానం, రామప్ప దేవాలయం, సమ్మక్క సారక్క దేవాలయం, బోగత జలపాతం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మల్లూరు దర్శనం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెద్దలకు ఛార్జీ రూ.1000, పిల్లలకు రూ.500 కేటాయించామని పేర్కొన్నారు. వివరాలకు 9959225961, 7382858508, 9948193753 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పోరాట యోధుడు వెంకయ్య మృతి

తిరుమలాయపాలెం, జూన్ 22: మండలంలోని రఘునాథపాలెం గ్రామస్తుడైన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఎం నాయకుడు కొండ్రు వెంకయ్య(80) ఆదివారం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు అంగిరేకుల నర్సయ్య, అల్లి యశోద, తుళ్లూరి నాగేశ్వరావు, సిద్దుల వెంకన్న తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడాలి

ఖమ్మం కమాన్‌బజార్,జూన్ 22; ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని భారత కార్మిక సంఘాల కేంద్రం(సీఐటీయూ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఐఎంఏ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాల్గో రాష్ట్ర మహాసభల్లో ఆయన మాట్లాడారు. జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్వీ రమ, దివాకర్, సుధాకర్, లింగమూర్తి, పద్మావతి, మాధవరావు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారులకు ఇండ్ల స్థలాల కోసం కృషి
టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి

ఖమ్మం, జూన్ 22 : ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులకు రాజీవ్ స్వగృహ ప్లాట్స్ ఇవ్వాలని జిల్లాలోని ముగ్గురు మంత్రులను కోరడం జరిగిందని టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేషన్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం సర్వసభ్య సమావేశం టీజీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు కట్టా కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ అధికారులకు ఇండ్ల స్థానంలో ప్లాట్స్ కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. సమావేశంలో కస్తాల సత్యనారాయణ, మోదుగ వేలాద్రి, గుంటుపల్లి శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూక్యా వీరభద్రానికి పరామర్శ

వైరాటౌన్, జూన్ 22: సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ నేతలు ఆదివారం పరామర్శించారు. జూన్ 17న కూసుమంచి మండలం నర్సింహులగూడెం వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన గాయపడ్డాడు. వైద్యం అనంతరం వైరాలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా క్యాదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు, జూలురుపాడు మండల కార్యదర్శి యాస నరేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాలంగి హరికృష్ణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావుతో కలిసి ఆదివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వైరాటౌన్, జూన్ 22: వైరా మండలంలోని కెజి సిరిపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని భీమ్ వారియర్స్ అంబేద్కర్ సంఘాల ఎంఆర్‌పీఎస్ సంఘాల నాయకులు కోరారు. ఆదివారం ఆ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎస్సై రామారావు అక్కడికి చేరుకొని విషయాలను తెలుసుకొని ఆ సంఘాల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి నివాళి అర్పించారు. ఈ ఘటనపై అంబేద్కర్ సంఘం భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఎస్సైకి ఫిర్యాదు చేశారు. గడ్డం నాగేశ్వరరావు, షేక్ లతీఫ్, ఐనాల భరత్‌కుమార్, ఇనపనూరి ముత్తయ్య, నారపోగు నాగరాజు, తాటి శ్రీను, మత్తిపోగు నవీన్‌కుమార్, గద్దల కమలాకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వసం చేసిన వారిని శిక్షించాలి

వైరాటౌన్, జూన్ 22: వైరా మండలం సిరిపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనను సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ తవ్రంగా ఖండిస్తుంది. విగ్రహం ధ్వంసం చేయడం అనాగరిక చర్యగా భావించాలని ఆ పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీభద్రం పేర్కొన్నారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ

వేంసూరు, జూన్ 22: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు భాగం హేమంతరావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సీపీఐ వేంసూరు మండల సభలో ఆయన మాట్లాడారు. ముందుగా జెండాను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్ముతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి లతాదేవి, దండు ఆదినారాయణ, నిమ్మటూరి రామకృష్ణ, యోబు, పిల్లి భాస్కర్, ఎస్.కే.రంజాన్‌బీ, రామలక్ష్మీ, ఎస్.కే.లాల్‌మొహమ్మద్, వెంకటేశ్వర్లు, సామ్రాజ్యం పాల్గొన్నారు.

మండలంలో జోరువాన

పెనుబల్లి, జూన్ 22: పెన